




విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యా దీవెన, వసతి దీవెన పథకాలకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ ప్రాంతంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర అన్నారు. శుక్రవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లోని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అన్నీ కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిఒ నెంబర్ 77ను రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ధర్నాలో విద్యార్థులుఅధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ నగర నాయకులు జీవన్,పవన్,విష్ణు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

గణపతి మార్క్సిజానికి ప్రాణం పోశారు..

◆కావలి ప్రాంతంలో ఉద్యమ కారులను తయారు చేశారు..
◆చివరి వరకూ కమ్యునిస్టుగా జీవించారు..
◆సంతాప సభలో 'వివిఎస్ఆర్'



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కావలి

చిమట గణపతి కావలి ప్రాంతంలో మార్క్సిజానికి ప్రాణం పోశారని ఎందరో ఉద్యమ కారులను తయారు చేశారు. గొప్ప చరిత్ర ఆయనదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మాజీ ఎస్ ఎఫ్ ఐ నాయకులు గుండ్లపల్లి శ్రీనివాసమూర్తి అధ్యక్షతన స్థానిక ది హోల్ సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన సంతాప సభను పార్టీ సభ్యులు, ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కావలి ఉద్యమంలో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, తాను తనతోపాటు ఎందరో మేధావులను రాష్ట్రానికి, దేశానికి అందించారన్నారు. సామాన్య ప్రజల్లోకి పార్టీని ఎలా తీసుకెళ్లాలో ఆయన చేసి చూపించారన్నారు. రైతు పోరాటాలు, జమీందారు వ్యతిరేకపోరాటాలతోపాటు కావలి ప్రాంతంలో ఎస్‌ఎఫ్‌ఐని బలమైన శక్తిగా తయారు చేయడంలో గణపతి చేసిన కృషి నేటి తరం నాయ కులకు ఆదర్శమన్నారు. విద్యార్థులు, రైతులు, యువకులు, సాధారణ ప్రజలతో మమేకమై ఎన్నో సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించారని కొని యాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే గణపతికి మనం ఇచ్చే నివాళి అని, సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, ప్రజాశక్తి జర్నలిజం కళాశాల మాజీ ప్రిన్సిపల్ వున్నం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రిలు మాట్లాడుతూ 1977లో గణపతి జిల్లా కమిటీకి ఎన్నికయ్యారన్నారు. టి.పి. భానురాజు,వి.శివరామసుబ్బయ్యలతో కలిసి జలదంకి, లింగరాజు అగ్రహారం, పాత బిట్రగుంట గ్రామాలలో భూ పోరాటాలలో పాల్గొన్నారని వివరించారు. సమరశీల పోరాటాలు నడిపారని గుర్తు చేశారు. అనేక ఆటు, పోట్లను ఎదుర్కొని కావలి ప్రాంతంలో సిపిఎం అభివృద్ధికి కృషి చేశారన్నారు.విరసం చెంచయ్య మాట్లాడుతూ గణపతి తన స్వగ్రామం సాయిపేటలో అప్పటి కమ్యూనిస్ట్ నాయకులు దామా చెంచయ్య, చిన వెంకటయ్య లతో కలిసి కమ్యూనిస్ట్ పార్టీలో పనిచేశారన్నారు, 1957లో సాయిపేటలో రైతు మహాసభను జయప్రదంగా నడిపారని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడారు 1956లో రాళ్లపాడు ప్రాజెక్టు నిర్మాణం కూలీలకు 12(బేడ)పైసలు రోజుకూలీ ఇస్తుంటే, పోరాటం చేసి, వారికి 25(పావలా)కూలి ఇచ్చేవరకు పోరాటం చేసి కూలి రేట్లు సాధించారని తెలిపారు. ఒకనాటి సిపిఎం తిరుపతి జిల్లా సిపిఎం కార్యదర్శి, నేటి టీడీపీ నాలెడ్జి కమిటీ కన్వీనర్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ, చిమటా గణపతి తమను సమర శీల పోరాటాల సారధులుగా తీర్చి దిద్దారన్నారు. అయన సలహా మేరకు తను తిరుపతి లో ఎస్ ఎఫ్ ఐ ఉద్యమాన్ని, సిపిఎం ను నెలకొలిపానని అన్నారు .తిరుపతి సిపిఎం జిల్లా కార్యదర్శిగా తాను 10 వేలమందికి ఇళ్ల ప్లాట్లు ఇప్పించానన్నారు. టిటిడిలో 5 వేలమంది ఉద్యోగులను పర్మినెంట్ చేయించామన్నారు. చిత్తూరు జిల్లాలో 4 గురు సిపిఎం ఎంఎల్‌ఏ.లను గెలిపించామన్నారు. సిపిఎం కౌన్సిలర్లగా జెడ్‌పిటిసి సభ్యుడిగా గెలవడం జరిగిందని తెలిపారు. ఇదంతా తనకు గణపతి ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం, పునాదిగా పనికి వచ్చాయన్నారు. అయన మృతి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ సందర్భంగా గణపతి చిత్రపటానికి డాక్టర్ బెజవాడ రవికుమార్, నూతలపాటి కృష్ణమూర్తి, పూలమాలేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సభలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఉప్పాల ఎల్లయ్య, సీనియర్ జర్నలిస్ట్ జయప్రతాప్ రెడ్డి, షేక్. మస్తాన్, సిపిఐ నాయకులు బలిజే పల్లి వెంకటేశ్వర్లు, వెంకట్రావు, తదితరులు మాట్లాడారు. గణపతి కుమారుడు విప్లవ కుమార్, ఎందరో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, సిపిఎం కార్యకర్తలు, గణపతి కుటుంబం బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.


సభకు హాజరైన జనం

నేడు ఎస్‌టి కమిషన్ సభ్యులు రాక

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ నేడు జిల్లాలో పర్యటించ నున్నాట్లు జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. నేడు ఉదయం 9 గంటలకు నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గిరిజనులు, గిరిజన సంఘాల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారన్నారు. కొడవలూరు మండలం చంద్రశేఖరపురం గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శిం చి విద్యార్థినులతో సమావేశమవుతారన్నారు. కలెక్టర్, ఎస్‌పితో సమావేశమవుతారన్నారు.


అవార్డులు ప్రదానం చేస్తున్న దృశ్యం

'చెకుముకి' అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు

బాలల దినోత్సవంగా దేశం మొత్తం జరుపుతుందని యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహణఅధికారి బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ , రత్నమ్మ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని మినీ టౌనుహాలు నందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రచయిత మురళీమోహన్ రాజు మాట్లాడుతూ నెహ్రూ సేవలను కొనియాడారు. ఎల్.ఎం.షోరూం అధినేత బి.మురళీకష్ణ, చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధినేత ఎస్.వి.రమేష్ బాబు, ఎస్.వి. ఆర్.స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో కుండపోత వర్షం..

ప్రజాశక్తి-కందుకూరు


ఉధృతంగా ప్రవహిస్తున్న ఎర్రవాగు

కందుకూరు ప్రాంతంలో శుక్రవారం కుండ పోత వర్షం కురిసింది. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది.కందుకూరు శివారు లోని కొండముడుసుపాలెం వద్ద ఉన్న ఎర్ర వాగు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కందుకూరు ప్రాంతంలోని వాగులు, వంకలు నీటి ప్రవాహంతో నిండి కనిపించాయి.కందుకూరు డివిజన్‌లోని ఏడు మండలాలలో శుక్రవారం ఉదయం 10 గంటలకు 356.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. వలేటివారిపాలెం మండలంలో 51.8 మిల్లీమీటర్లు, కందుకూరు మండలంలో 54.6 మిల్లీమీటర్లు ,లింగసముద్రం మండలంలో 31.4 మిల్లీమీటర్లు ,గుడ్లూరు మండలంలో అత్యధికంగా 101.4 మిల్లీమీటర్లు, ఉలవపాడు మండలంలో 70.6 మిల్లీమీటర్లు, వరికుంటపాడు మండలంలో 39.2 మిల్లీమీటర్లు, కొండాపురం మండలంలో 7.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

గ్యాస్ సబ్సిడీని బిగబడుతున్న బ్యాంకర్లు

ఆందోళనలో గృహిణులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



రాష్ట్రంలో దీపావళి కానుకగా సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం విడుదల చేస్తున్న గ్యాస్ సబ్సిడీని బ్యాంకర్లు బిగబడుతున్నారు. అందుకు బ్యాంకర్లు అనేక కారణాలు చెబుతున్నారు. దీంతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. దీపావళిని పురస్కరించుకొని ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లను కూటమి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.దీంతో గహిణిలు ఎంతో సంబరపడ్డారు. ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ పైకాన్ని బ్యాంక్‌లలో జమ చేస్తుండడంతో లబ్ధిదారులు సబ్సిడీకి నోచుకోవడం లేదు. ఖాతాదారులు ఎంతో కాలంగా బ్యాంక్ లావాదేవీలు జరపకపోవడం, బ్యాంకులో మినిమమ్ బ్యాలెన్స్ లేక పోవడంతో గ్యాస్ సబ్సిడీకి దీపం పథకం లబ్ధిదారులు నోచుకోలేకపోతున్నాఉ. అందుకు సాంకేతిక సమస్యల ను బ్యాంకర్లు సాకుగా చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గ్యాస్ సబ్సిడీ డబ్బులను సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని దీపం పథకం లబ్ధిదారులు కోరుతున్నారు.


పొగాకు పొలాలను చూస్తున్న వేలం నిర్వహణాధికారి చంద్రశేఖర్

పొగాకు రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పొగాకు వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ సిబ్బందితో కలసి నారుమళ్లు పొగ తోటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు పొలాల్లో, నారు మళ్లలో నీరు నిలబడకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానం లో విడుపులు వేయాలని కోరారు. నాట్లు వేసేటపుడు నాణ్యమైన నారును మాత్రమే నాటుకోవాలని చెప్పారు.

పిడిఎస్‌యు లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 1 న కందుకూరులో జరిగే కందుకూరు, కావలి పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర నాయకులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆర్ హరిబాబు, ప్రముఖ అడ్వకేట్ యల్ బ్రహ్మయ్య కోరారు. పూర్వ విద్యార్థుల సమావేశానికి సంబంధించిన లోగో ఆవిష్కరణ శుక్రవారం పట్టణంలోని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద జరిగింది. హరిబాబు మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అన్ని రకాల పీడనలకు వ్యతిరేకంగా, కులోన్మాద దాడులకు వ్యతిరేకంగా, విద్యార్థుల్లో, ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపేందుకు నాడు పిడిఎస్‌యు ఏర్పడిందన్నారు. పిడిఎస్‌యు ప్రకాశం జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్యామ్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎం.సునీల్, పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర నాయకులు సీఎస్ సాగర్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు,బి పద్మ ఉన్నారు.



లోగో ఆవిష్కరిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

ఎరువుల షాపుల్లో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని అన్ని ప్రయివేటు, విత్తన, ఎరువులు, పురుగు మందుల షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ)డాక్టర్ సి హెచ్ నాగరాజు అన్ని పత్రాలను పరిశీలించి తనిఖీ చేశారు. నాగరాజు మాట్లాడుతూ ప్రవేటు డీలర్లు అందరూ షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్సు నంబర్, అడ్రస్ బోర్డు చూపించాలన్నారు.తప్పనిసరిగా లైసెన్సు లో ఎరువులను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం ఓ ద్వారా పొందుపరచుకోవాలన్నారు.


ఎరువుల షాపుల్లో తనిఖీ చేస్తున్న దృశ్యం

18న కందుకూరులో జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా ఈనెల 18న కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె మస్తానయ్య తెలిపారు.ఈ జాబ్ మేళాలో డెకిన్,హీరో మోటార్ కార్పొరేషన్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ మొదలగు ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగాలు కల్పించనున్నాయి. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపి ఎస్ఎస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖాయం ,కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె. మస్తానయ్య తెలిపారు. పూర్తి వివరాలకు 98480 50543,7989613024 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

'ఎలికేరు' నేల చప్టా పరిశీలన

'ప్రజాపోరు' ఫిర్యాదుకు స్పందన


చప్టా పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండల పరిధిలోని చెమిడిదిపాడు గ్రామానికి వెళ్లే మార్గం మధ్యలో ఉన్న ఎలికేరు వర్షాల సమయంలో పొంగిపొర్లుతు ఉదతంగా ప్రవ హిస్తోంది. అది నేల చప్టా కావడంతో కొద్దిపాటి నీరు వచ్చినా రాకపోకలు స్తంభించిపోతున్నాయి. గతంలో అక్కడ జరిగిన ప్రమాదం కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని గ్రామ సర్పంచ్ చిత్తారి మల్లికార్జున తెలిపారు. ఈ నేపథ్యంలో ఎలికేరుపై బ్రిడ్జి నిర్మాణం జరపాలని సిపిఎం నాయకులు ప్రజాపోరులో భాగంగా జరిగిన కార్యక్రమంలో గుడ్లూరు ఎంపిడిఒ వై.వెంకటేశ్వరరావుకు వినతిపత్రాన్ని సమర్పించారు.తుఫాను ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎలికేరు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో శుక్రవారం ‌ ్లరు ఎంపిడిఓ వై. వెంకటేశ్వరరావు ,కందుకూరు పంచాయతీ రాజ్ డి.ఈ. ఈ. వెంకటేశ్వర్లు ,హౌసింగ్ ఏ.ఈ. వెంకటేశ్వర్లు ,చేమిడిదిపాడు పంచాయతీ కార్యదర్శి , గ్రామ పెద్దలు కలిసి చేమిడిదిపాడు వద్ద ఉన్న వరద ఉధతిని పరిశీలించారు. ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమస్యను ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం జరిగేవిధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులు ,సిపిఎం నాయకులు దామా కిష్టయ్య , సిద్ధయ్య, సర్పంచ్ చిత్తారి మల్లికార్జున, మండల హౌసింగ్ ఎఈవెంకటేశ్వర్లు ,ఎంపిడిఒ వై.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మురళి కందుకూరు పంచాయతీ రాజ్ డి.ఈ. ఇ. వెంకటేశ్వరర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయని
అధికారులపై చర్యలు తీసుకోవాలి



ప్రజాశక్తి-కందుకూరు

ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలను అమలుపరచని గుడ్లూరు తహశీల్దార్, కలెక్టరుపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎపి హేతువాద సంఘం డిమాండ్ చేసింది. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద హేతువాద సంఘం జాతీయ అద్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య, ఎపి హేతువాద సంఘం అధ్యక్షుడు ఎం.కే.బేగ్ విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. రామదూత ఆక్రమణ నుంచి భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలిచ్చి నాలుగేళ్లు అయిందన్నారు. ఇప్పటి వరకు అతీగతిలేదని ప్రభుత్వ అధికారుల తీరును తప్పుపట్టారు.ముఖ్యమంత్రికి, రెవిన్యూ మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరి కి సిసిఎల్‌ఏకి అందరికి పిర్యాదులు చేసినప్పటికి, ఆ పిర్యాదు కలెక్టరు కి పంపుతూ కాపీ తమకు పంపిస్తున్నారు తప్పితే రామదూత ఆశ్రయంపై చర్యలు లేవన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలుపరచని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. హేతువాద సంఘం జాతీయ అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎం.కే. బేగ్ శుక్రవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజని కలిసి వినతిపత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి తమవంతు కషి చేస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు


కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వహించారు. హెడ్ మాస్టర్ ఎవిఆర్ మూర్తి, దండోరా దాసు కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తక పఠనం వలన విజ్ఞానాన్ని ఆరోగ్యానికి సంబంధించిన మంచి విషయాలను విద్యార్థులు తెలుసుకోవచ్చని వివరించారు.

ఉలపాడు : ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 5 పాఠశాలల విద్యార్థులు కలిపి 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులను అందజేస్తారన్నారు.


ఉలవపాడులో..



రాకేష్‌కు ఆర్యవైశ్యుల అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కూటమి ప్రభుత్వం డూండీ రాకేష్ ను నియమించిన సందర్భంగా కందుకూరు నగర ఆర్యవైశ్యులు విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. డిసెంబర్ 8వ తేదిన కందుకూరు పెద్ద బజారు లో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ ను ఆహ్వానించారు. కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ మురారిశెట్టి సుధీర్ కుమార్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, జరుగుమల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట కిషోర్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వైస్ ప్రెసిడెంట్ బొగ్గవరపు ప్రసాద్,దేసు ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-నెల్లూరు : మరమ్మత్తుల కారణంగా పలు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ ఎం.శ్రీధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 కె.వి. తెలుగుగంగ సబ్ స్టేషన్, 33/11 కె.వి. బి.వి.నగర్ సబ్ స్టేషన్, 33/11 కె.వి. రైతు బజార్ సబ్ స్టేషన్ పరిధుల్లోని పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.



పొలం బడిలో రైతులకు సూచనలు చేస్తున్న అధికారులు

రాపూరులో 'పొలం బడి'

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : మండలంలోని రావూరులో రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం బడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అనుబంధ రంగాలు పొలం పిలు స్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో భాగంగా విత్తన శద్ధి యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గ్రామ, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు షారుక్ ఖాన్, శైలజ ఉన్నారు.

జివి రెడ్డికి 'ఇంటూరి' అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర ఫైబర్ నెట్ ఛైర్మన్‌గా ఎంపికైన జి.వి రెడ్డి శుక్రవారం విజయవాడలోని వారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎలు ఇంటూరి నాగేశ్వరరావు, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్ జి.వి రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఫైబర్ నెంట్ ఛైర్మన్‌గా ఆయన రాణించాలని వారు ఆకాంక్షించారు.




మహాలక్ష్మిపురంలో సచివాలయం ఏర్పాటు

గ్రామస్తులు హర్షం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

గత వైసిపి ప్రభుత్వం మండలంలోని కోడూరులో సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. అయితే ప్రజల సౌకర్యార్థం సచివాలయాన్ని మహాల క్ష్మిపురం గ్రామానికి మార్చాలంటూ వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులకు ప్రజలు చేసిన విన్నపాలు, విజ్ఞప్తులుపెడచెవిన పెట్టారు. దాంతో చేసేది లేక ప్రజలు మి న్న కుండిపోయారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన అనంతరం ప్రజలు సచివాలయం సమ స్యను టిడిపి నాయకుల దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన టిడిపి నేతలు కోడూరు నుంచి మహాలక్ష్మిపురం గ్రా మానికి సచివాలయాన్ని మార్చడమే కాకుండా శుక్రవా రం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావ డంతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర సహకారంతో సచివాలయాన్ని మహాలక్ష్మిపురంకు మార్చినట్లు ప్రజ లు పేర్కొన్నారు.ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి నేతలు వీరబోయిన గంగాధర్, బై న బోయిన శ్రీనివాసులు ఊటుకూరు అవినాష్, పామం జి దొరబాబు, ఆవుల మునిరత్నం, దండు వాసుఉన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

డాక్టర్ జి.సతీష్ రెడ్డికి విశ్వోదయ జీవిత సాఫల్య సభ్యత్వం

ప్రజాశక్తి-కావలి: సాంకేతిక విషయపారంగతులు, రక్షణశాఖ పరిశోధనా నిపుణులు, క్షిపణి రంగ సారధులు డాక్టర్ జి. సతీష్ రెడ్డికి గురువారం రాత్రి కావలి విశ్వోదయ విద్యా సంస్థల కుటుంబంలో గౌరవ జీవిత సభ్యత్వం ప్రదానం చేశారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన, కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి డాక్టర్ జి.సతీష్ రెడ్డికి దుస్సాలువా కప్పి, పూల మాలేసి, సన్మాన పత్రం చదివించి, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా సత్కరించి, గౌరవ సభ్యత్వం అందజేశారు. ఈ సభలో కర్నాటి ఆంజనేయ రెడ్డి, జవహర్ భారతి కరెస్పాండెంట్ వి. సుధాకరరెడ్డి తదితరులు పాల్గొని, ఈ సన్మానం జరిపించారు. వారు మాట్లాడుతూ సతీష్ రెడ్డి జాతీయ, అంతర్జాతీయంగా ఎన్నో అవార్డులు సాధించారని కొనియాడారు. ఆయనకు ఏ.టి.ఏ. అవార్డు, రష్యాలోని నావిగేషన్ అకాడమీ అవార్డు, ఇంగ్లాండులో నూరు సంవత్సరాల కాలంలో ఒకే సారి అవార్డు తీసుకున్న భారతీయుడిగా భాశించారన్నారు. అంతేగాక రామినేని అవార్డు, నాయుడమ్మ అవార్డు, ఆర్యబట్ట, ప్రజ్ఞ, విశ్వేశ్వరయ్య, హోమి బాబా, సైంటిస్ట్ అఫ్ ది ఇయర్ అవార్డులు పొందారన్నారు. ఇంతటి ఘనమైన వ్యక్తికి విశ్వోదయ జీవిత సభ్యత్వం అందజేసి, గౌరవించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశ్వోదయ విద్యా సంస్థల అధ్యాపకులు, సిబ్బంది, పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి బిట్రగుంట. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకష్ణారెడ్డి జన్మదినం సందర్భముగా శుక్రవారం బోగోలు లోని అంబేద్కర్ సెంటర్ దగ్గర మండలపార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .,వి ,ఎన్, ర్ పేట గిరిజన కాలనీ వాసులకు బి, ప్రభాకర్ చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కడనుతల పార్టీ టిడిపి నాయకులు కేక్ కటింగ్, అన్నదాన నిర్వహించారు. బోగోలు పంచాయతీ లే అవుట్ ల వద్ద మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈకార్యక్రమములో పార్టీ సీనియర్ నాయకులు కోట వెంకారెడ్డి, ఎల్ సుధీర్ బాబు , ఎల్ మాధవరావు, ఎ .ఆదిశేషయ్య ,పి, సుధాకర్ యాదవ్ ,మండల బి జె పి అధ్యక్షులు ఎన్ ,శ్రీనివాసులు యాదవ్ పి .హర్ష, కుంచాల తిరుమలేష్ ,వెంకటేశ్వరరెడ్డి బి .ప్రభాకర్ శివకోటయ్య డి శ్రీధర్, గోచిపాతల సంజయ్, మనోహర్ నాయుడు, నాగరాజు, సుభాని, ఎల్ కిషోర్, ఫ్రాటిక్. నాటకరానీ సీనయ్య సురూపనేని మస్తాన్ నాయుడు జానకిరామయ్య పీ ,మనోహర్ , ఎయి స్కేల్, కె.వి సుబ్బారెడ్డి ,పి సుబ్బారావు, మాల్యాద్రి రెడ్డి, ఘట్టాల సుబ్బయ్య ,జయరాజ్ ,నరసింహారావు , బాబూరావు ,రమణయ్య ,బాబు , క్రాంతీ ఎస్ ఎస్ యాదవ్, శ్రీనివాసులురెడ్డి పద్మలత , గోవర్ధన్ రెడ్డి ఏటింతల చంద్ర తదితరులు పాల్గొన్నారు.





ప్రణాళికలు పటిష్టంగా తయారు చేయండి

ప్రజాశక్తి-కొడవలూరు :గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను పటిష్టంగా తయారు చేయాలని ఎంపీడీఓ వెంకట సుబ్బారావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఇతర అధికారులతో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు గ్రామస్థాయిలో అన్ని శాఖల అధికారులు కూర్చుని గ్రామ అభివృద్ధికి ఎలాంటి మాలిక వసతులు కావాలో చర్చించి తయారు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారి సాయి ప్రసాద్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని కోరారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే క్రమంలో అన్ని శాఖల సమన్వయంతో కలిసి పని చేయాలని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేష్ మనోహర్ ఎంపీటీసీ సభ్యులు డిజిటల్ అసిస్టెంట్లు పాదుపు ఈఓఏలు పాల్గొన్నారు.

పంచాయతీలను అభివృద్ధి పరచాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని పంచాయతీలను అభివృద్ధి పరచాలని ఎంపీడీఓ శ్రీహరి కోరారు.పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ అభివృద్ధి పై ప్రజా ప్రతినిధులు, అధికారులకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ పంచాయతీలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు, జల జీవన్ మిషన్ నిధులు, ఇతర శాఖలకు సంబంధించిన నిధులు కలిపి ప్రణాళిక తయారుచేసి పంచాయతీలను అభివద్ధి పరిచే విధంగా చూడాలని ఆయన వెల్లడించారు. పంచాయతీలకు సంబంధించి ప్రజా సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివో వి ఆర్ డి నారాయణరెడ్డి, వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభకు అర్జీల వెల్లువ

ప్రజాశక్తి-దగదర్తి: ప్రభుత్వం ఆదేశాల మేరకు రీ సర్వే పై గ్రామ సభలు నిర్వహించమని చెప్పడంతో మండలంలోని మారెళ్ళ పాడు యలమంచిపాడు కామినేని పాలెం అనంతవరం, లింగాలపాడు, ఊసగుంటపాలెం, తురుమెర్ల, ఐతంపాడు, దామవరం, మారెళ్ళ పాడు, తదితర గ్రామాల్లో రి సర్వే చేపట్టామని డిప్యూటీ తహశీల్దార్ ఎం.గిరీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా అగ్రిమెంట్లు కొనుగోలు చేశారని వాటి తాలూకా 300 పైచిలుకు అర్జీలు వచ్చాయన్నారు. మరి కొన్నిఅర్జీలు విస్తీర్ణం తగ్గిందని తెలిపారు. విస్తీర్ణం తగ్గిన భూముకు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి భూములను మరలా సర్వే చేపట్టి విస్తీర్ణం తగ్గిన భూములను అడంగల్‌లో విస్తీర్ణం కలుపుతామన్నారు. అగ్రిమెంట్ ఏమైనా కొనుగోలు చేసిన వాటిని మాత్రం నివేదికన జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

ప్రజాశక్తి-అనంతసాగరం: విద్యార్థులు బాల్య దశ నుంచి గ్రంథాలయ పుస్తక పఠనం అలవర్చుకుంటే అత్యున్నత స్థాయికి ఎదుగుతారని గ్రంథాలయంలో సభ్యత్వం పొందితే మనకు నచ్చిన పుస్తకాలు ఇంటికే తీసుకుని వెళ్లి చదువుకోవచ్చని శాంతినికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రంథాలయం భాండాగారి నారాయణరావు ఆధ్వర్యంలో రెండో రోజు గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ పుస్తక ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి చదువుల తల్లి చిత్రపటానికి పూలమాలవేశారు.గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ ఉపాధ్యాయులు అంజాద్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయం భక్తులతో కిటకిట

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలం సోమశిల లోని శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామునపెన్నా నదిలో స్నానమాచరించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్తీకదీపం వెలిగించారు. సాయంత్రం ఆలయ ధర్మకర్తలు ఉప్పల సోమ సుందర మూర్తి, ఉప్పల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గుడి పైన కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు వాన సైతం లెక్కచేయకుండా దీపాలు వెలిగించారు. జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ మెటుకూరు ధనుంజయ రెడ్డి మాతృమూర్తి మెటుకూరు అమ్మనమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, అబ్దుల్ రెహమాన్, సుంకర వెంకటసుబ్బయ్య, గుడిపాటి రవి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి-విడవలూరు: గ్రామ అభివృద్ధి ప్రణాళికలో సిద్ధం చేయాలని శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నగేష్ కుమారి 15 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని సర్పంచులు ప్రజలతో చర్చించి గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామాల్లో ఇటువంటి సమస్య ఉన్న వాటిని తొలిరాత్రి గతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలం కావడంతో ఇళ్ల మధ్య రోడ్లపై ఎక్కడ నీరు నిల్వ ఉంచకుండా అన్ని సదుపాయాలను గ్రామస్తులకు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీపీలు, పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాస్పత్రి..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇందుకూరుపేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రజలకు వైద్యం అందిస్తున్నారు. పేద ప్రజలు పైసా ఖర్చు లేకుండా ఖరీదైన పలు రకాల స్కానింగ్లు, టెస్టులు చేస్తూ ప్రభుత్వ వైద్యశాలల పై నమ్మకాన్ని పెంచుతున్నారు. వేల రూపాయలు ఖర్చు అయ్యే ఎక్సరేలు, ఈసీజీలు పలు ముఖ్యమైన టెస్టుల తోపాటు ఖరీదైన చికిత్సలు చేస్తున్నారు. నార్మల్ డెలివరీతో పాటు అత్యవసరమైతే సిజిరియన్ డెలివరీలు కూడా స్పెషలిస్ట్ డాక్టర్లతో సురక్షితంగా చేస్తున్నారు. అధునాతన యంత్రాలతో వైద్యం చేస్తూ ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం మంచి పేరు ప్రజలలో తెచ్చుకుంది. ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండడంతో మండలంలోని ప్రజలు వైద్య సేవలను వినియోగించుకుంటున్నారు. హెర్నియా, 24 గంటల కడుపునొప్పి వంటి ముఖ్యమైన శస్త్ర చికిత్సలు ఎన్నో విజయవంతంగా నిర్వహించారు.


మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్


పేషెంటు నాగరాజు

అందుబాటులో ఉచిత వైద్యసేవలు
మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్

ముఖ్యమైన గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్ వంటి స్పెషలిస్ట్ డాక్టర్స్ నిత్యం అందుబాటులో ఉంటారు. హెర్నియా 24 గంటలు కడుపు నొప్పి వంటి శస్త్ర చికిత్సలు విజయ వంతంగా పూర్తి చేశాం. ముఖ్యమైన ఎక్స్‌రేలు, బ్లడ్ టెస్టులు ప్రజలకు అందుబాటు ఉన్నాయి. హార్ట్ ఎటాక్ సంబంధించి ఖరీదైన ఈసీజీ తో పాటు అవసరమైతే 40 వేల రూపాయలు విలువ కలిగిన ఇంజక్షన్ ను ప్రజలకు ఇస్తామన్నారు. మండలంలోని ప్రజలందరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బాగా చూస్తున్నారు..
రోగి నాగరాజు పల్లిపాడు గ్రామం

నా పేరు నాగరాజు మాది పల్లిపాడు గ్రామం. గతం కంటే ఇప్పుడు ఆస్పత్రిలో ఎంతో మెరుగ్గా వైద్య సేవలు అందుతున్నాయి. మోకాలు నొప్పితో బాధపడుతున్న నేను ఖరీదైన ఎక్స్‌రే తో పాటు నాకు మందులను ఉచితంగా అందించారు. ప్రయివేటు హాస్పిటల్లో 3వేల రూపాయలు ఖర్చయ్యే వైద్యాన్ని ఉచితంగా నాకు అందించారు.

ఇంటింటికి ఆగిన రేషన్ పంపిణీ..

ప్రజాశక్తి-డెస్క్: నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో ఇంటింటికి ఇవ్వాల్సిన రేషన్ ఒక సెంటర్‌కు పిలిచి అక్కడే రేషన్ పంపిణీ చేస్తున్నారు. గతం ప్రభుత్వంలో కార్డుదారుడుకు వలంటరీ ద్వారా సమాచారం ఇచ్చి ప్రతి వీధిలో ఐదు ఇళ్లకు ఒక్క చోట రేషన్ వాహనం నిలిపి రేషన్ పంపిణీ చేసేవారు.ప్రస్తుతం ఆ విధానం కుంటుపడింది.ఇంటింటికి లేదా వీధిలోకి రేషన్ బండి రాదని రేషన్ వాహన డ్రైవర్ చెప్పారు. ఎండిని అడిగితే విఆర్ఒ, సివిల్‌సప్లయ్ డిటి ఒక్క సెంటర్ చూసుకొని వాహనం పెట్టుకోమని చెప్పారు. ప్రస్తుతం రేషన్ బండి వాహనం ఎప్పుడు వస్తుందో అని కూడా సమాచారం ఉండడం లేదు.దాని వల్ల రేషన్ ఒక నెలలో తీసుకోకుండా ఇబ్బంది పడుతున్నాం.గత మూడు నెలల నుంచి మొదట 100 కార్డుల వరకే కందిపప్పు, రాగులు సరఫరా చేస్తున్నారు.మిగతా కార్డు దారులు కందిపప్పు, రాగులు అడుగుతుంటే స్టాకు అంతవరకే వచ్చిందని చెబుతున్నారు. అడిగితే పొంతలేని సమాధానాలు చెబుతున్నారు. దయచేసి అధికారులు రేషన్ పంపిణీ వాహనం ఎప్పుడు వస్తుందని సమాచారం ఇవ్వాలని, రేషన్ పంపిణీ ఇంటింటికి రాకపోయినా ప్రతి సందులో వాహనం వచ్చి పంపిణీ చేసే విధంగా ఉండాలని కోరారు. డివిజన్‌లోని అందరికీ కందిపప్పు, రాగులు అందే విధంగా కృషి చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.


రేషన్ తీసుకెళుతున్న లబ్ధిదారులు

మహిమలూరులో డిఆర్‌డిఓ మాజీ చైర్మన్, కలెక్టర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:: భారత ఏరోనాటికల్ సొసైటి అధ్యక్షుడు, డీఆర్ డీఓ మాజీ చైర్మన్ గుండ్రా సతీష్ రెడ్డి, కలెక్టర్ ఆనంద్‌లు శుక్రవారం ఆత్మకూరు మండలం, మహిమలూరు గ్రామంలో పర్యటించారు. మర్రిపాడు మండలం ఖాన్ సాహెబ్ పేటలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వారు ముందుగా సతీష్ రెడ్డి స్వగ్రామమైన మహిమలూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులను వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యల గురించి వారి దష్టికి తీసుకురావడంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. వారి వెంట ఆత్మకూరు ఆర్డీఓ బీ పావని, పలు పార్టీల నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, నరసింహులు, అశోక్, అహ్మద్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


డీఆర్ డీఓ మాజీ చైర్మన్ గుండ్రా, కలెక్టర్ ఆనంద్

విద్యా వ్యవస్థకు మెరుగులు

ప్రజాశక్తి-జలదంకి : గత ప్రభుత్వం వైసిపి నియంత్రత పోకడల వల్ల గాడి తప్పిన విద్యా వ్యవస్థకు ఈ ప్రభుత్వం మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నావతారాల సమయంలో శుక్రవారం సభాధ్యక్షులు అనుమతి ఇవ్వడంతో కాకర్ల అసెంబ్లీలో ఉదయగిరి నియోజకవర్గ సమస్యల గురించి విన్నవించారు. విద్యా వ్యవస్థకు వెన్నుముక లాంటి ఉపాధ్యాయుల పుణ్యం వల్లే తామంతా వాళ్ళ అసెంబ్లీలో ఉండగలిగామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మనలాంటి వారందరూ రాజకీయ రంగంతో పాటు పలు రంగాలలో అడుగులు వేయాల్సిన చిన్నారుల భవిష్యత్తును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు నేడు పేరుతో విద్య వ్యవస్థని నాశనం చేసిందని ఆరోపించారు. నాడు నేడు కార్యక్రమం అంతా బూటక మే నన్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ అభివద్ధి కోసం పలు అంశాల గురించి సభాధ్యక్షులు విన్నవించారు.


ఎంఎల్ఎ కాకర్ల సురేష్

సామాజిక ఆరోగ్య కేంద్రంలో విచారణ...

ప్రజాశక్తి-ఉదయగిరి: సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ అధికారి సిద్ధా నాయక్ మాట్లాడుతూ సిహెచ్ సి లో పనిచేసే వైద్యాధికారి ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో హాస్పిటల్ లో నిధులు పక్కదారి పట్టినట్లు, సిబ్బంది వ్యవహార శైలి పై ఫిర్యాదు చేశారన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని విచారణ చేపట్టామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మస్తాన్ భాష, ఏడుకొండలు, ప్రసన్న స్థానిక డి డి ఓ అనీషా డాక్టర్ ఠాగూర్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

.. **ప్రజాశక్తి-మర్రిపాడు:**.మండలం, ఖాన్ సాహెబ్ పేట లో నూతన వాటర్ ప్లాంట్ ను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ రక్షణ మంత్రిత్వ శాఖ సాంకేతిక సలహాదారులు గుండ్ర సతీష్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ముఖ్య అతిథులుగాపాల్గొని నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన ఈ వాటర్ ప్లాంట్ ను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రక్షణ మంత్రిత్వ శాఖ సాంకేతిక సలహాదారులు గుండ్ర సతీష్ రెడ్డి పలు సమస్యలు తీసుకొచ్చారని ఈ సమస్యలు పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మర్రిపాడు ఇంచార్జ్ తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న దృశ్యం

విడవలూరు రోడ్లు జలమయం

ప్రజాశక్తి-విడవలూరు: మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో రోడ్లు గుంతల మయంగా మారి చిన్నపాటి చెరువులను తలపిస్తూ జలమయంగా మారాయి. వాహనదారులు రోడ్లపై పడిపోతూ ఆసుపత్రి పాలవుతున్నారు. అసలే విడవలూరు గ్రామంలో ఇరుకు రోడ్లు కావడంతో రోడ్డు మార్గంలో గుంతలు ఎక్కువగా ఉండడంతో వాహనదారులు ప్రమాదానికి గురై ఆస్పత్రి పాల అవుతుండడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదు. కనీసం రోడ్లపై పిడికెడు మట్టి గాని వేసిన దాఖలాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు జలమయమై చెరువులను కల్పిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండల కేంద్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. పార్టీ ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ గ్రామంలో తిరుగుతూ పండుగలా సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యనంగా విద్యావంతులైన యువత మహిళలు ఉత్సాహం చూపుతున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ టీడీపీ సభ్యత్వం ఉన్నవారికి పార్టీ రూ.5లక్షలు ప్రమాదబీమాతో పాటుగా ఆకుటుంబానికి విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందా లన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాటకొండ వెంకయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ఎఎస్‌పేట గ్రామ పరిధిలో గల గ్రంథాల యంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్‌ను సర్పంచ్ తాజ్ ఉన్నిసా భర్త షేక్ జిలానీ ఆవిష్కరించారు.అనంతరం పుస్తక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు, నిరుద్యోగులు పుస్తకాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి ముగింపు సమావేశం 20వ తేదీన బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ షరీఫ్, వినాయక్, నాణేల సేకరణ కర్త ఎండి వాయుజ్, వెటర్నరీ సిబ్బంది శేషారెడ్డి, ఎస్ కె ఎజ్డానీ, ఎండి అస్గర్ బాషా, లైబ్రేరియన్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

సిబ్బందికి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-దగదర్తి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివా లయం సిబ్బంది పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై ట్రైనింగ్ క్లాస్ లను ఎంపీడీఓ శ్రీనివాసులు శుక్రవారం నిర్వహిఁచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన నిధులను రోడ్లు తాగునీరు, డ్రెయినేజీ, పారిశుధ్యం, తదితర వాటికి ఏ విధంగా వినియోగించుకోవాలని సూచించారు. వర్షాకాలం కావడంతో గ్రామాల్లో ఎప్పటికప్పుడు మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో బ్లీచింగు, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి -ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాల్లో శుక్రవారం ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ ఓ శ్రీనివాసరాజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో ఆధ్యాత్మిక గ్రంథాలు, జీవిత చరిత్రలు, బాల సాహిత్యం, జనరల్ నాలెడ్జ్, కంప్యూటర్, జనరల్ సైన్సు, చారిత్రక గ్రంథా లు ఉంచారు. విద్యార్థిని విద్యార్థులు పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో వెస్ట్ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం వై.సీతాదేవి, లైబ్రరీ అసిస్టెంట్ ఎల్.తనూజ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి కుమార్తె మణిచందన, మౌనిష్ రెడ్డిల వివాహం ఇటీవల జరగడంతో నూతన దంపతులను ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం పట్టణంలోని వారి నివాసానికి వెళ్లిన చంద్రశేఖర్ రెడ్డి దంపతులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

నకిలీ పత్రాల గుట్టు రట్టు

ప్రజాశక్తి-దగదర్తి: మండలం బాడుగులపాడులో నకిలీ పత్రాలతో భూములు కొల్లగొట్టేందుకు ప్రయత్నిం చిన శికాకొల్లు హైమానంద్ కుమార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ ఎం గిరీష్ తెలిపారు. మండల పరిధిలోని బోడిగుడిపాడులో సర్వే నంబర్ 5%-2, 6-%2లోని భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు హైమానంద కుమార్ నకిలీ ధవప్రతాలు సృష్టించి పదే పదే రెవెన్యూ అధికారులకు అర్జీల రూపంలో దరఖాస్తులు అందచేశారు. అధికారులను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టేలా వ్యవహరించడంతో వరుస దరఖాస్తులు చేస్తుండటం, ధ్రువపత్రాలు అనుమానాస్పదంగా ఉండటంతో అనుమానం వచ్చిన అధికారులు సదరు పత్రాల వాస్తవికతను నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. ఈపత్రాలు, పట్టాలు నకిలీవిగా ఫోరెన్సిక్ శాఖ నిర్ధారించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైమానంద్ కుమార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ

మంత్రిని ప్రశ్నించిన ఎంఎల్ఎ 'కాకర్ల'

ప్రజాశక్తి-ఉదయగిరి: ఏపీ బడ్జెట్ సమావేశాలలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించి, కక్షపూరిత ధోరణిలో వ్యవహరించినదని, విద్య వ్యవస్థలో అనేక మార్పులు చేసి, జీవో 117 ను తీసుకుని వచ్చి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టినదని, నాడు నేడు కార్యక్రమంలో అంతులేని అక్రమాల చేసినదని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని అభ్యర్థించారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వంపై వ్యతిరేక గలమును వినిపించి, వారి హక్కుల కోసం పోరాడి, ప్రభుత్వ మార్పునకు నాంది పలికినది ఉపాధ్యా యులేనని, వారికి ఈ ప్రభుత్వం సముచిత స్థానమును కల్పిస్తుందని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి జీవో 117 కు ప్రత్యామ్నాయం తీసుకొస్తామని తెలిపారు. ఈ విషయంపై పలువురు ఉపాధ్యాయులు మెట్ట మండల మేధావులు వారికి అభినందనలు తెలిపారు.

పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ..

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామాలలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై గ్రామ సర్పంచులు, జెడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యు లు, పంచాయతీ కార్యద ర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విఏఎలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ వేణు గోపాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు పైన తెలిపిన అధికారులు అందరూ సకాలంలో పాల్గొని సహకరించాలని కోరారు.



మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కొడవలూరు :పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకయ్య అవగాహన కల్పిం చారు. కొడవలూరు గ్రంథాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యత, మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పిస్తూ పిల్లలకు క్రమశిక్షణతో మెలగాలన్నారు. మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా తమ జీవితాలను కాపాడు కోవాలని తద్వారా భావిభారత పౌరులుగా సమాజంలో మంచి పేరు సంపాదించు కోవాలన్నారు. దీనికి తల్లిదండ్రులు పిల్లల నడవడి కను గమనించాలని చెప్పారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఎలాంటి మాదక ద్రవ్యాలను తీసుకోమని విద్యార్థిని విద్యార్థులతో ప్రమాణం చేయించారు.కార్యక్రమంలో లైబ్రేరియన్ రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కోవూరు: సమాజంలో స్వచమైన గాలి పీల్చుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ కూడా వారె చూసుకోవాలని ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ డైరెక్టర్ షణ్ముఖ కుమార్ అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఆయన మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ తో కూడిన విద్యనభ్యాసిం చాలన్నారు.ఆయన వెంట డ్వామా పీడీ గంగ భవాని, పంచాయతీ రాజ్ ఎస్ఇ, ఎంపిడిఒ చిలకల శ్రీహరి రెడ్డి, పలుశాఖల అధికారులు ఉన్నారు.

అవసరమైన పనులు గుర్తించండి

ప్రజాశక్తి-కోవూరు: గ్రామీణప్రాంతంలో ప్రజలకు మవసరమైన పనులను గుర్తించాలి డిపిఆర్పి ప్రత్యేకధికారి రమేష్ అన్నారు. కోవూరు మండలపరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సర్పంచలకు వార్డ్ మెంబర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. సమావేశం లో ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అభివధి కి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగలన్నారు ఈ సమావేశంలో ఎంపిడివో శ్రీహరి రెడ్డి మండల ఉపాధ్యక్షుడు నరసింహులు రెడ్డి సర్పంచ్ లు వర్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

తుమ్మగుంటలో అయ్యప్ప పూజలు

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని తుమ్మగుంట గ్రామంలో వెలసి ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో వేలాది మంది అయ్యప్ప భక్తుల కు భజన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. 41 రోజు దీక్ష పూనుకున్న అయ్యప్ప భక్తులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి అన్నదాన ప్రభువే శరణ మయ్యప్ప అనే నినాదాలతో తుమ్మగుంట మారు మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

బారికేడ్లు ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప గురుకుల పాఠశాల సమీపంలో వాహనాల వేగాన్ని అదుపు చేసేలా శుక్రవారం బారికేడ్లను బిట్రగుంట ఎస్ఐ బొజ్జ తమ సిబ్బందితో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను అరికట్టే ఒదుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల సమీపాన భారికేడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వాహన దారులు అతివేగంగా వాహనాలు నడప రాదని, హెల్మెట్ ధరించకుండా వాహనం నడపరాదన్నారు. వాహనాలకు సరైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. లేని పక్షంలో వారికి జరిమానా తప్పదని తెలిపారు.

విజ్ఞాన దీపాలు "పుస్తకాలు".

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: విద్యార్థులకు విజ్ఞాన దీపాలు పుస్తకాలని పుస్తక రత్న పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం ప్రవచించిన చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కోవాలన్న సూక్తిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. పుస్తక పఠ నాన్ని అలవాటుగా మార్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు . మనోవిజ్ఞానానికి,వికాసానికి పుస్తకం ఒక దారి దీపమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కే. మంజులత, విద్యార్థులు, పాలకులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరి పంట

ప్రజాశక్తి-ఉదయగిరి

:మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లిలో నీట మునిగిన వరి కంకెలను వ్యవసాయ అధికారులు ఆంజనేయ నాయక్, రాజశేఖర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ నీట మునిగిన వరి పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధి కారులకు నివేదిస్తామన్నారు. వ్యవసాయ రైతులు పంట నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు సిబ్బంది సూచనలు పాటిస్తూ వేసిన పంటలను నష్టపోకుండా సంరక్షించుకోవాలని కోరారు.

24న మందకృష్ణ మాదిగ పర్యటన జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కలిగిరి

:ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ నెల 24న మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభకు నెల్లూరుకి వస్తున్న సంధర్భంగా నేడు ఎమ్మార్పీ ఎస్.ఎంఎస్పీ అత్యవసర నియోజకవర్గ స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నందిపోగు వెంగళరావు మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ పోల్గొని వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు 30ఏళ్ల అలుపెరుగనిపోరాటం చేసిన తరుణంలో ఆగస్టు1 న ఈ దేశ అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పుతో మాదిగల కళ నేర వేరిందన్నారు. మన కళను సహకారం చేసిన మాదిగల మహాత్ముడు మందకష్ణ మాదిగ మొట్ట మొదటిసారిగా నెల్లూరు జిల్లాలో అడుగుపెడుతున్నారని తెలిపారు. జిల్లాలోని మాదిగ మేధావులు, మాదిగ ఉద్యోగులు, పెద్దలు, విధ్యార్థులు, మహిళలు, వేలాది మంది తరలి రావాలని కోరారు.

16న చెరువు బహిరంగ వేలం

ప్రజాశక్తి-అనంతసాగరం

:మండలంలోని పాతాలపల్లిలో 6న చెరువు వేలం పాట జరగాల్సి ఉండగ ఎవరూ పాల్గొనడం పోవడంతో వాయిదా వేసిన విషయం విధితమే. శని వారం చెరువు లో చేపలు పట్టుకునేందుకు బహిర ంగ వేలం పాట జరుగుతుందని గ్రామ సర్పంచ్ బీజీ వేముల ఓబుల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాతాళపల్లి సచివాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు వేలంపాట జరుగుతుందని తెలిపారు.